## వీఆర్వోలకు అండగా ఉంటాం...

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 3




# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 28 అక్టోబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




# వేడుక చేద్దాం రండి...!

నేడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు పిలుపు

- సర్వం సిద్ధం చేసిన శీనన్న అభిమానులు
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో హోరెత్తించేందుకు రెడీ
- వేడుకల వివరాలను వెల్లడించిన తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... లెజండరీ లీడర్ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఈనెల 28వ తేదీన (రేపు) నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడి జిల్లాను హోరెత్తించేందుకు రెడీ అయ్యారు. భారీ కటౌట్లు, ప్లెక్సీలు, హోర్డింగ్లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు మిగతా 2లో..

## వ్యాపారంతో పాటు సమాజ సేవకు అంకితం కావాలి

- ఎల్‌పీ జీ డీలర్ల సమావేశంలో ఎంపీ వద్దిరాజు 5



# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యం...



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యం లోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, కలెక్టరేట్‌లో ఏర్పాటు మిగతా 2లో..






## నేడు మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం

- **మంత్రి పొంగులేటి శీనన్న జన్మదినం సందర్భంగా నిర్వహణ**



**ఖమ్మం బ్యూరో,కెరటం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ఈనెల 28న మధ్యాహ్నం 12గంటలకు ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్పలోని మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖమ్మం రూరల్ మండల పీఎస్ఆర్ యూత్ నాయకులు, మండల కాంగ్రెస్ కమిటీ బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరువుతారని తెలిపారు. కావున పీఎస్ఆర్ అభిమానులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# వేడుక చే(చూ)ద్దాం రండి..!

(మొదటిపేజీ తరువాయి..)

కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 09.00గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఉ ంటుందన్నారు. ఉదయం 10.30గంటలకు దానవాయిగూడెం, రామన్నపేట కాలనీల్లో రక్తదాన శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. 11.00గంటల కు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్రోడ్ లో రక్తదాన శిబిరం, 11.30గంటల కు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, మధ్యాహ్నం 12.30గంటలకు ఖమ్మంలోని జీవనసంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమాలు ఉ ంటాయన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శీనన్న జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమవు తాయని తెలిపారు. రాత్రి 08.00గంటలకు ముదిగొండ వెంకటాపురం లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

ఇవేకాక ఇంకా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమాను లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకు లు, కార్యకర్తలం దరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యం...

(మొదటిపేజీ తరువాయి..)

చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించారు. ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి ముచ్చటించారు. మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, వడ్డీ లేని రుణాలతో ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నారు, లాభసాటిగా నడపడానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు బంద్ చేశారని, ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు మరో సారి వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పున: ప్రారంభించామని అన్నారు. వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు సమాచారం అందించాలని, వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, మహిళా సంఘాల దగ్గర వసూలు చేయడానికి వీలు లేదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో మాదిరిగా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వయం మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీనివల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. మహిళలను మహాలక్ష్మి గా కొలుస్తామని, స్త్రీలను గౌరవించుకునే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, టికెట్ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా 400 కోట్ల రూపాయల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొరకు చెల్లిస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళలచే ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇండ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీ పై 500 రూపాయలకే సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బాగు పడుతుం దని ప్రభుత్వం భావించి వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని అన్నారు.



మహిళలకు అందించే రుణాలతో వ్యాపార యూనిట్లను ఏర్పాటు చేయడం వల్ల మంచి లాభాలు వస్తాయని అన్నారు. జుజ్జుల్ రావుపేట కు చెందిన రాణి, తన వ్యవసాయ క్షేత్రంలో చేపలు, రొయ్యల చెరువు, పాడి, నాటుకోళ్ల ఫారం, గొర్రెల పెంపకం, కూరగాయలు, సేంద్రీయ వరి సాగులు చేపట్టి, నెలకు 2 లక్షల పైగా కలెక్టర్ కంటే ఎక్కువ ఆదాయం వస్తుందని, ఇంకో 4 గురిని పనిలో పెట్టుకొని, ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు 20 వేల కోట్ల పైగా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించడం జరుగుతుందని, రాబోయే 5 సంవత్సరాల్లో లక్ష కోట్లు అందిస్తామని దీనికి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలతో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయాలని, దీనికోసం అవసరమైన శిక్షణ, తోడ్పాటును కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో మహిళలకు ప్రత్యేకంగా చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, స్థలాల ఎంపిక జరుగుతుందని, అక్కడ రోడ్లు, కరెంట్, డ్రైన్ మొదలగు మౌళిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే పరికరాలకు మార్కెట్ కూడా ప్రభుత్వమే కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళల నుంచి ప్రతిపాదనలు వస్తే మరో ఐదు వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా అందించాలని ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసిందని, ఈ అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాలను అర్థం చేసుకొని గ్రామస్థాయి వరకు తీసుకొని వెళ్లి ప్రతి గ్రూపు సభ్యులకు అర్థమయ్యేలా వివరించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ మహిళల అభివృద్ధి ఉండాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆర్టీసీ కు లాభాలు వస్తున్నాయని, కొత్త బస్సులు అవసరం అవుతున్నాయని, మహిళా సంఘాల సభ్యుల గ్రూప్ ల ద్వారా బస్సులు కొనుగోలు చేసి, కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు అందజేసి, అట్టి బస్సులు ఆర్టీసీకు అద్దెకు ఇచ్చే ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో వ్యవసాయ ఆధారితం అధికంగా ఉంటారని, మన దగ్గర పండే పంటలకు అనుగుణంగా చిన్న, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు తయారు చేస్తున్నామని, ఇందులో కూడా మహిళలను భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో మహిళా సంఘాల సభ్యులచే మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీని వల్ల 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. మన జిల్లాలో స్ట్రీట్ టీ స్టాళ్లను బస్టాండ్, రైల్వే స్టేషన్ మొదలగు జనసంచారం గల ప్రదేశాలలో ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని మాట్లాడుతూ, ప్రభుత్వ తోడ్పాటుతో మహిళా సంఘాలు బలపడి, ఆర్థిక పరిపుష్టిని సాధిస్తాయన్నారు. జుజ్జుల్ రావుపేటకు చెందిన రాణి, తమకు చెందిన భూమిలో 6 లక్షల రుణం తీసుకొని, చేపల, రొయ్యల చెరువు, పాడి, గొర్రెల పెంపకం, సేంద్రీయ వరి, కూరగాయల సాగు, నాటు కోళ్ళ పెంపకం తదితరాలు చేపట్టి, నెలకు సుమారు 2 లక్షలు సంపాదిస్తున్నట్లు, మరో 4 గురికి పని చూపి, ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోలకు అండగా ఉంటాం...

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** వీఆర్వోలకు అండగా ఉంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన సందర్భంగా ఆయన ఈ మేరకు భరోసా ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క దృష్టికి విఆర్ఓ సమస్యలు వివరించారు. గత పాలకుల నిరంకుశ విధానాల వలన, రాష్ట్రంలోని సమస్త విఆర్వోలు 5139 మంది సర్వీస్ ప్రొటెక్షన్, పే ప్రొటెక్షన్ కోల్పోవడం జరిగిందని, చెట్టుకొకరు పుట్టకొకరు గా చెల్లాచెదురై ఎంతో మనోవేదనతో కృంగిపోతున్నామని, మమ్మల్ని నూతన గ్రామ రెవెన్యూ వ్యవస్థలోకి సమస్త విఆర్ఓలను ఆప్షన్ పద్ధతిలో తీసుకొని మా సమస్యల పరిష్కారం చేయాలనీ ఉప ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం ఖమ్మంలో ఆదివారం ఉదయం టీవీ ఆర్ ఓ డబ్ల్యూ ఏ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు నేతృత్వంలో కలిసి మెమోరాండం సమర్పించి కోరడం జరిగినది.రాష్ట్రంలో ఉన్న 5,139 మంది వీఆర్వోలను జీఓఎంఎస్ నెంబర్ 29 ద్వారా 19 సెప్టెంబర్ 2020 ద్వారా వీఆర్వో వ్యవస్థను రద్దుపర్చారని, జీఓఎంఎస్ నెంబర్ 121 తేదీ 23 జులై 2022నరీడిప్లాయిమెంట్ చేస్తూ అర్ధరాత్రి వేళ కలెక్టర్ కార్యాలయాల్లో లాటరీ పద్ధతిన వీఆర్వోలను అందరినీ అమానవీయంగా, నిర్దాక్షిణ్యంగా ఉద్యోగుల హక్కులు విస్మరించి వివిధ అటానమస్ బాడీల్లోకి నెట్టివేసిన ఫలితంగా జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన "తోటమాలి/ వార్డ్ ఆఫీసర్/ రికార్డ్ అసిస్టెంట్ /స్టోర్ కీపర్/కంప్యూటర్ ఆపరేటర్/హాస్టల్ వర్కర్/లైబ్రేరియన్/డ్రైవర్లు / వంట మనిషి/ కామటి / స్వీపర్" వంటి పోస్టుల్లో నియమించారని గరికె ఉపేంద్రరావు ఆవేదనతో భట్టి విక్రమార్కకి వివరించడం జరిగింది. వీఆర్వో వ్యవస్థ రద్దు ఫలితంగా పే ప్రొటెక్షన్, సర్వీస్ ప్రొటెక్షన్ కోల్పోయామని ఉపముఖ్య మంత్రివర్యులు కు విన్నవించుట జరిగినది,గ్రామస్థాయిలో ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షకులుగా, సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక, సమస్త ఎన్నికల నిర్వహణలో గ్రామస్థాయిలో కీలకభూమిక నిర్వహించుటకు, శాంతి భద్రతల పరిరక్షణ, అత్యంత విలువైన విధులు నిర్వహించే వారమని ఇప్పుడు ఇతర ప్రభుత్వ శాఖలలో, అటానమస్ బాడీస్ లో వేతన భద్రతను కోల్పోయామని, సర్వీస్ భద్రతను కోల్పోయామని, పదోన్నతులు కోల్పోయామని అవమానభారంతో ఆందోళన జీవితాన్ని గడుపుతున్నామని, ఆప్షన్ పద్ధతిలో విఆర్వోలు అందరిని రెవెన్యూ శాఖలోకి తీసుకొని సమస్త సమస్యలు పరిష్కారం చేయాలని విన్నవించగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి వీఆర్వోల సమస్యలన్నీ నాకు తెలుసునని తప్పకుండా పరిశీలనచేసి తగు న్యాయం చేస్తామని సానుకూలంగా స్పందించినందుకు వారికి రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. ఈ కార్యక్రమంలో, బంక కృష్ణయ్య, శీలం నరేంద్ర ప్రసాద్,వజ్జ రామారావు, చర్ల శ్రీనివాసరావు, మక్కాల శ్రీనివాస్, వాంకుడోత్ వెంకన్న, భానోత్ వాసరాం, వేమూరి శాంతరావు, పూసం ముత్తయ్య, ఆర్. వేంకటేశ్వర్లు, కే. పాపారావు,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అదనపు తరగతుల గదుల నిర్మాణానికి బడ్జెట్ మంజూరు చెయ్యండి

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి కళాశాల ప్రిన్సిపాల్ వినతి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లాలోని వైరా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతుల గదుల నిర్మాణానికి బడ్జెట్ మంజూరు చేయవలసిందిగా ఆదివారం గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క కి వినతి పత్రం ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్ నవీన్ జ్యోతి తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రిని ఖమ్మం పట్టణం లోని క్యాంప్ ఆఫీసులో కలవడం జరిగిందని, ఈ సందర్భ ంగా గతంలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు వైరా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శి ంచిన సందర్భంగా అదనపు తరగతుల నిర్మాణానికి హామీ ఇవ్వ డం జరిగిందని, ఈ హామీ ప్రకారం సంబంధిత శాఖ తరగతి గదుల నిర్మాణానికి బడ్జెట్ ప్రపోజల్ రూపొందించి పంపించడం జరిగింది అని తెలిపారు. ఈ ప్రపోజల్ ను పరిశీలించి బడ్జెట్ శాంక్షన్ చేసి అదనపు తరగతి గదులు నిర్మాణం తొందరగా అయ్యేటట్లు చూడవల సిందిగా ఉప ముఖ్యమంత్రికి వివరించడం జరిగింది. ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి,ఈ బడ్జెట్ ప్రపోసల్స్ ప్రాసెస్ లో ఉన్నదని సానుకూలంగా స్పందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, కంచర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై ఉన్న మమకారానికి కృతజ్ఞతలు...

● ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్ఞతలు తెలిపిన జె ఏ సి నేతలు...



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డిఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు యుద్యోగ సంఘాల నేతలు కృత్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి , ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసోపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జెఏసి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. ఆదివారం ఖమ్మం లోని ప్రజాభవన్‌లో ఆయన్ను టిఎన్‌జిఓస్, టిజిఓ, జెఏసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జె ఏ సి నాయకులు భట్టిని శాలువాతో సన్మానించి కృత్ఞతలు తెలియజేసారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ కార్యదర్శి దేవరకొండ సైదులు, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

**ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే ...**

రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉపాధ్యాయుడి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని తమ దృష్టికి తీవాల్సిన భాధ్యత సంఘాలపై ఉందని ఆ భాధ్యత మరువవద్దని హితవుపలికారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలోని లబ్దిదారులకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అందించారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్దిదారులకు రూ. 12,26,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 18మంది లబ్దిదారులకు రూ. 6,04,500విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్ గౌడ్, పంతులు నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, చల్లా కృష్ణ తదితరులున్నారు.

# స్వగ్రామం ఇనుగుర్తిలో ఎంపీ వద్దిరాజు పూజలు

వరంగల్ బ్యూరో, కెరటం న్యూస్: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన స్వగ్రామం ఇనుగుర్తిలో కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పలమ్మ,మైసమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ రవిచంద్ర మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలోని వ్యవసాయ క్షేత్రంలో కొలువైన ఉప్పలమ్మ, మైసమ్మలకు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం పసుపు, కుంకుమలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు జరిపారు. ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి, ఆయన అన్నలు- వదినెలు వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర,తమ్ముళ్లు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,



వద్దిరాజు మోహన్ -వాసవి,వద్దిరాజు వెంకటేశ్వర్లు-పద్మ,సోదరి-బావ లక్ష్మీ-శీలం సత్యనారాయణ,బామ్మర్ది గూడ రాజేష్ తదితరులు అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు,



వద్దిరాజు ప్రీతమ్,వద్దిరాజు గిరినందన్, విజయ్, మరికల్ పోత సుధీర్ కుమార్, వద్దిరాజు సహశ్రిక తదితరులు ఉప్పలమ్మ, మైసమ్మలను దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా వద్దిరాజు వంశస్తులు తమ బంధుమిత్రులు,గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## భాగం సేవా ఫౌండేషన్ ఎల్ఈడీ లైట్లు వితరణ

- నిర్విరామంగా సేవా కార్యక్రమాలు



బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:భాగం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో కెవిఎం బజార్ ప్రజల విజ్ఞాపన మేరకు ఐదు ఎల్ఈడి లైట్లను భాగం రాకేష్ వితరణగా అందజేశారు. తమ కోరిక మేరకు ఎల్ఈడి లైట్లను అందజేసిన భాగం సేవా ఫౌండేషన్ వారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవ ఫౌండేషన్ తరపున గతంలోనూ ఆళ్ళపాడు, బోనకల్, గోవిందాపురం ఎల్ గ్రామాలలో ఎల్ఈడి లైట్లను వితరణగా ఇచ్చారు. నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మంద లక్ష్మయ్య, మద్రి అప్పయ్య, మరీదు సైదులు, వెంకయ్య ,గుడిద రామారావు ,మంద గోపి,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భాగం సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం


- చదువుల్లో రాణిస్తున్న విద్యార్థినికి రూ. 10 వేల ప్రోత్సాహకం



బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి: చదువులలో చురుకుగా రాణిస్తూ, ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులకు... భాగం సేవా ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ స్థాపకులు, ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ నగదు ప్రోత్సాహకాలను అందజేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా, కాకరవాయి గ్రామానికి చెందిన లంక జ్యోతి ఇంటర్ విద్యనభ్యసిస్తూ, చదువులలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ, ఒకవైపు ఇంటి పనుల్లో కుటుంబ సభ్యులకు సహకరిస్తూనే ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాలలో 463/470 మార్కులు సాధించింది. తన మిత్రుల ద్వారా విద్యార్థిని ప్రతిభాపాటవాలను తెలుసుకున్న భాగం రాకేష్ ..విద్యార్థినిని అభినందిస్తూ ప్రోత్సాహకంగా 10 వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆశయాలకు అనుగుణంగా దృఢ సంకల్పంతో చదువుతూ లక్ష్యసాధనవైపు అడుగులు వేయాలన్నారు. చదువులలో రాణించే పేద విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. నగదు ప్రోత్సాహకాన్ని అంద జేసిన సేవా ఫౌండేషన్ సభ్యులకు విద్యార్థిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెల నిండా అభిమానం

- ఛాతీపై మంత్రి శీనన్న చిత్రం



వనం నాగయ్య, కెరటం న్యూస్: ప్రజా నాయకుడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పై అభిమానం ఓ వ్యక్తి గుండెల పై చెరగని సంతకం వేసుకున్నాడు అభిమానం అంటే మాటలకు పరిమితం కాదని తన జీవితాంతం తన అభిమాన నాయకుడు గుండెల పై ఉండాలన్న అభిమానంతో ఏకంగా ఛాతిపై శ్రీనివాస్ రెడ్డి టాటూలు వేసుకుని తన యొక్క అభిమానాన్ని చాటుకున్నాడు. ఖమ్మం నగరంలోని సంభానినగర్ కు చెందిన బొల్లిని నాగరాజు యాదవ్ అనే పొంగులేటి అభిమాని తన ఛాతీ పై పొంగులేటి టాటో వేయించుకుని తన అభిమానాన్ని చాటుకున్నాడు. దీంతో నాగరాజు ను పలువురు అభినందిస్తున్నారు.

## పొద్దుటూరులో కొవ్వొత్తుల ర్యాలీ

- పెంట్యాల పుల్లయ్యపై అక్రమ కేసును నిరసన



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి: పెంట్యాల పుల్లయ్య అక్రమ అరెస్టును ఖండిస్తూ శాంతియుతంగా కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం అని చెప్పిన అతికొద్ది సమయంలోనే పెంట్యాల పుల్లయ్య మీద అభి మానంతో వెల్లువల పుల్లయ్య గారి అభిమానులు, పొద్దుటూరు గ్రామ ప్రజలు, మహిళలు, ప్రజాస్వామ్య వాదులు కుట్రలు కుతంత్రాలను ఛేదించుకుంటూ అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రొద్దుటూరు గ్రామానికి నీవు చేసిన సేవలకి, నీవు చేసిన అభివృద్ధికి ఈరోజు ఉప్పొంగిన జన ప్రవాహమే నిదర్శనం. ప్రజల గుండెల్లో నీ స్థానం ఎప్పటికీ పదిలం, నిన్ను ఎంతగా అణచివేయాలని చూస్తే నువ్వు అంత ఎత్తుకు ఎదుగుతావు దానికి నిదర్శనం ఈ ప్రజా ప్రవాహం 40 సంవత్సరాల నీ రాజకీయ జీవితంలో ఇలాంటి కుళ్ళు కుతంత్రాలు ఎన్నో చూసి ఉంటావు ఇకముందు కూడా చూస్తావ్ అయినా కానీ మడమ తిప్పని మా రాజుగా,మకుటం లేని నాయకుడిగా అతి తొందరలో కుళ్ళు కుతంత్రాలను చేయించుకుంటూ విజయుడువై బయటికి రావాలని కోరుకున్నారు.

## నూతన పతులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు లిఖిత్ ద్వారకా ఆదిత్య-అనుశ్రేయలకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మనుమరాలు, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి-మమతల కూతురు అనుశ్రేయ పెళ్లి దేశాయి మదన్ మోహన్ రెడ్డి-శ్రీదేవిల కుమారుడు లిఖిత్ ద్వారకా ఆదిత్యతో శంషాబాద్ జీఎంఆర్ అరేనా కన్వెన్షన్ హాలులో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్ తో కలిసి వెళ్లి అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు,వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌ను పరామర్శించిన లింగాల కమల్ రాజు

మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ 8వ వార్డ్ కౌన్సిలర్,బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యన్నంశెట్టి అప్పారావును పరామర్శించిన ఖమ్మం మాజీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి లింగాల కమల్ రాజు, ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ మధిర పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, ముత్తవరపు వెంకట పుల్లయ్య (ప్యారి), జేవీ రెడ్డి, పరిశ శ్రీనివాసరావు, మేస్త్రి కొండ, చీదిరాల రాంబాబు తదితరులు పరామర్శించినారు.

# వ్యాపారంతో పాటు సమాజ సేవకు అంకితం కావాలి

- ఎల్ పీ జీ డీలర్ల సమావేశంలో ఎంపీ వద్దిరాజు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూనే సమాజ సేవ కూడా చేస్తే బాగుంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం, సదస్సు నగరంలోని గాయత్రి ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగి ంది. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు కోటి ఇరవై లక్షల వంట గ్యాస్ వినియోగదారులు ఉన్నారని, వరదలు వంటి విపత్తులు సంభవిం చినప్పుడు, ఆపదలో చిక్కుకున్న సందర్భాలలో సాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. కేవలం సంపాదనపైనే దృష్టి పెట్టకుండా అనుకోని విపత్తులు చోటు చేసుకున్నప్పుడు వెంటనే స్పందించి సహాయక చర్యల్లో పాల్గొనడం వల్ల ఆత్మ సంతృప్తి కూడా లభిస్తుందన్నారు. డిస్ట్రిబ్యూటర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, సంబంధిత కేంద్ర మంత్రితో రెండు మూడు సందర్భాలలో సమావేశం కూడా ఏర్పాటు చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ప్రతి ఏటా డీలర్ షిప్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవలసిన అవసరం లేకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మేలును మర్చిపోకూడదన్నారు. వంట గ్యాస్ కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోకుండా సురక్షా పైపులను డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందజేయాల్సిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఇందుకు కేవలం 50 లేదా 60కోట్లు రూపాయలు మాత్రమే అవుతాయ ని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద భారం కూడా కాదని సదస్సుకు హాజరైన ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ను అసోసియేషన్ అధ్యక్షుడు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు,చరణ్, శ్రీకాంత్ తదితరులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. సదస్సులో మరికల్ పోత సుధీర్ కుమార్, నాగసాయి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఎంపీ రవిచంద్ర సందర్శించారు.

## సామాజిక సేవకులకు ఘన సన్మానం




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త పుల్లఖండం చంద్రశేఖర్ మనవడు అమెరికాకు చెందిన పుల్లఖండం శ్రేయస్ పుట్టినరోజు సందర్భంగా మధిర పట్టణంలో అనేక రకాల సేవలందిస్తున్న సామాజిక సేవకులు లంక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,హెల్త్ సూపర్ వైజర్ లంక కొండయ్య ,మదర్ తెరిసా సేవ సదనం వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వర్ణలత,ఆదరణ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నిస్సి హరిని, ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం అనాథ ఆశ్రమం వ్యవస్థాపక డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి లను పుల్లఖండం చంద్రశేఖర్, మాధవరపు నాగేశ్వరరావు కు టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.అనంతరం టివిఎం వాకర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో మాధవరపు నాగేశ్వర రావు నిర్వహణలో అనాధలకు అభాగ్యులకు 90 దుప్పట్లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆదివారం పుట్టినరోజు జరుపుకుంటున్న పుల్లఖండం శ్రేయస్ కు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేముల విశ్వనాథం, కురువెల్ల కృష్ణ ,యడ్లపల్లి శ్రీనివాసరావు వెలగపూడి సురేంద్ర, లింగంపల్లి వెంకాయమ్మ, టివియం వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

- 300 మంది రోగులకు చికిత్స ఉచితంగా మందులు పంపిణీ



**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27 దుమ్ముగూడెం:**పొంగులేటి స్వరా జ్యం రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్(పిఎస్ఆర్) ఆధ్వర్యంలో భద్రాచలం కిమ్స్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఆదివారం దుమ్ముగూడెం మండలం కేంద్రం లక్ష్మీ నగరంలో కిడ్స్ క్యాప్టివేషన్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 300 మంది రోగులకు వైద్యులు షుగర్ ,బీపీ ,ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు మారుమూల ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని కిమ్స్ హాస్పిటల్స్ యజమాన్యాన్ని దుమ్ముగూడెం మండల పరిసర ప్రాంత ప్రజలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ భీమ్ రెడ్డి బాబు రెడ్డి,చావా శివరామకృష్ణ హాస్పటల్ సిబ్బంది మార్కెటింగ్ టీం తదితరులు పాల్గొన్నారు.

## రహదారి కల్వర్టు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తొండల గోపవరం తోర్లపాడు మధ్య గల రహదారి కల్వర్టు వరదకు కొట్టుకుపోగా అట్టి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా వచ్చి పరిశీలించి అధికారులను వెంటనే ఈ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించగా ఆదివారం కొట్టుకుపోయి నటువంటి కల్వర్టుకు రిపేరు పనులు చేపట్టి పూర్తి చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు నిడమానూరు వంశీకృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి కోట డేవిడ్ షేక్ కన్నం సాహెబ్ బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య కాశీ బోయిన లక్ష్మణరాజు కాశిబోయిన శ్రీనివాసరావు సుంకర రామారావు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలకు ఎంపికైన మడుపల్లి విద్యార్థి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థి మాగంటి మనోహర్. విద్యార్థి మాగంటి మనోహర్ పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతు ఆటలపై ప్రత్యేకత చూపిస్తూ ఆదివారం కొత్తగూడెంలో జరిగిన కబడ్డీ సెలక్షన్స్ లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు అండర్-17 బాలుర విభాగం నుండి మండల, జోనల్,జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,నేడు రాష్ట్ర కబడ్డీ జట్టుకి ఎంపికవటం సంతోషంగా ఉందని హెచ్ఎం తోట నరసింహారావు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా మధిర మండలం ఎం.ఈ.ఒ,వై. ప్రభాకర్ రావు, పి.డి,యం.మాధవరావు, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరా చారి,బూసా కోటేశ్వరరావు, కంచిపోగు ఆదాము, పి.కిషోర్,ఎస్. శైలజ,టి. జ్యోతిర్మయి, బి.వి.బి.యన్.యం.శర్మ,ఎస్. సంధ్యాలక్ష్మి, ఎస్.శ్రీదేవి,జి. రామచంద్రరావు, యం.సాములు, ఎ.కృష్ణ మూర్తి, సిహెచ్.చిట్టిబాబు, మనోహర్ తల్లిదండ్రులు ముత్యాలు, విజయ,ఎ.ఎ.పి.సి చైర్మన్ వేమిరెడ్డి.నాగలక్ష్మి,స్థానిక క్రీడాకారులు గోపి,కిరణ్, హరీష్ గ్రామ పెద్దలు అభినందించారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి 5000 రూపాయలు హార్దిక సహాయం చేసిన ఆదివాసి ఉపాధ్యాయులు

**కెరటం న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 27 దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ ముసలి మడుగు గ్రామానికి చెందిన నిరుపేద గిరిజనుడు వాగే సత్యంకి చెందిన గడ్డిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గత నాలుగు రోజుల క్రితం దగ్ధం అయింది ఈ అగ్ని ప్రమాదంలో సర్వం కాలి బూడిదయ్యి ఆ కుటుంబం కట్టు కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మిగిలింది. ఈ విషయం తెలుసుకున్న ఆదివాసి ఉపాధ్యాయులు అప్కా ధర్మరాజు కారం గోపాలరావు పాయం వెంకటరత్నం ఇర్ప రాధాకృష్ణ, మల్లం వెంకటేశ్వర్లు, కొర్స నరసింహారావు పాయం సంపత్ లు ఆదివారం ముసలిమడుగులు అగ్ని ప్రమాద బాధిత వాగే సత్యం కుటుంబాన్ని కలిసి 5000 రూపాయల నగదు 50 కేజీల బియ్యం వారికి అందజేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాగే గంగరాజు మాజీ ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.